ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :297 శుక్రవారం ఆగష్టు 21 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ముడుపులు చెల్లిస్తే చాలు .....

## డ్రైవింగ్ రాకున్నా లైసెన్స్ లు ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో




**●అవినీతికి 'కేరాఫ్ అడ్రస్'గా ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయం..!**


**●కోడ్ ఉంటేనే పని.. బ్రోకర్ ఉంటేనే ఫైల్ కదలిక..?**

**●ప్రతి సేవకు ఫిక్స్డ్ రేట్లు.. నిబంధనలకు తూట్లు.. ప్రజలకు చుక్కలు. చూపిస్తున్న రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది.!**

**●ప్రజలకు పారదర్శక సేవలు అందించాల్సిన ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయం (ఆర్టీఏ) అవినీతికి అడ్డాగా మారిందన్న ఆరోపణలు జిల్లాలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.!**

**●ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు సమర్పించినా పని జరగదని, "కోడ్" ఉంటేనే ఫైల్ ముందుకు కదులుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.**

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా 'కోడ్' లేకుంటే ఫైల్‌కు బ్రేక్..!దరఖాస్తులోని వివరాల కంటే వెనుక రాసిన కోడ్‌కే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ?కోడ్ ఉంటే గంటల్లో పూర్తయ్యే పని, కోడ్ లేకుంటే వారాల తరబడి పెండింగ్‌లోనే ఉంటోందని బాధితులు చెబుతున్నారు.?'మీ బ్రోకర్ ఎవరు?'మీ కోడ్ ఎంత..?రవాణా శాఖ కార్యాలయానికి నేరుగా వెళ్లిన దరఖాస్తుదారులను "మీ బ్రోకర్ ఎవరు?" అని ప్రశ్నిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బ్రోకర్ పేరు లేదా కోడ్ లేకుంటే ఏదో ఒక సాకుతో దరఖాస్తును పక్కన పెడుతున్నారని పలువురు వాహనదారులు వాపోతు న్నారు. ముడుపులు ఇస్తే చాలు..డ్రైవింగ్ రాకున్నా లైసెన్స్ లు ?డ్రైవింగ్ నైపుణ్యం లేకపోయినా, బ్రోకర్ల ద్వారా భారీ మొత్తాలు చెల్లిస్తే టూ




వీలర్, ఫోర్ వీలర్, హెవీ వెహికల్ లైసెన్సులు సులభంగా పొందుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ?దీంతో రోడ్డు భద్రతే ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.!ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా..?ఆర్టీఏ కార్యాలయం పరిసరాల్లో ప్రైవేట్ వ్యక్తులు అధికారిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ వాహనాల ఇంజన్, చాసిస్ నంబర్లు నమోదు చేయడం, దరఖాస్తులను చక్కబెట్టడం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.!ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.!వెహికల్ చెకింగా లేక వసూళ్ల చెకింగా . అనే చందాగా ఉంది ?వాహన తనిఖీల పేరుతో చిన్న చిన్న లోపాలను చూపిస్తూ వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.!జరిమానా రసీదు కంటే నగదు చెల్లింపులకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.!ఓవర్‌లోడ్ లారీలకు గ్రీన్ సిగ్నల్..?ఇసుక, గ్రానైట్ రవాణా చేసే ఓవర్‌లోడ్ లారీలు నిరభ్యంతరంగా తిరుగుతున్నా తనిఖీలు కేవలం పేరుకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి.!నెలవారీ మామూళ్ల కారణంగానే చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.!కోన్నేళ్లుగా ఒకేచోట...?ఒకే కార్యాలయంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న కొందరు సిబ్బంది చుట్టూ అవినీతి వ్యవస్థ పాతుకుపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి.! ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించిందా అనే ప్రశ్నలు కూడా వ్యక్తమవుతున్నాయి.?ఏసీబీ, విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తే నిజాలు వెలుగులోకి వస్తాయా..?ఈ ఆరోపణలపై జిల్లా కలెక్టర్, రవాణా శాఖ ఉన్నతాధికారులు, ఏసీబీ, విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సీసీటీవీ ఫుటేజ్, పెండింగ్ ఫైళ్లు, బ్రోకర్ల పాత్రపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపుటి : 3 సంచిక :297 శుక్రవారం ఆగష్టు 21 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన నిరసనలు

●జనగణనకు ముందు పౌర పట్టిక నవీకరణ డిమాండ్
●రెండు రోజుల సార్వత్రిక సమ్మెకు పిలుపు
●పలు జిల్లాల్లో రహదారుల దిగ్బంధనం
●మూడు రోజుల పాటు విద్యాసంస్థల మూసివేత






ఇంఫాల్, ఆగస్టు 20 (మనప్రజాప్రతినిధి): బీజేపీ పాలిత మణిపూర్‌లో మరోసారి నిరసనల జ్వాలలు రగిలాయి. రాష్ట్రంలో జనాభా గణన చేపట్టే ముందు జాతీయ పౌర పట్టికను నవీకరించాలని వివిధ సామాజిక సంస్థలు డిమాండ్ చేస్తుండటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన ప్రజలు తమ స్వస్థలాలకు తిరిగి చేరే వరకు జనగణన నిర్వహించకూడదని ఆందోళనకారులు పట్టుబడుతున్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం న్యాయమైన, నిష్పక్షపాత పునర్విభజన ప్రచార సంస్థ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 48 గంటల సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిన ఉద్యమకారులు మణిపూర్ లోయ ప్రాంతంలోని పలు జిల్లాల్లో భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, బిష్ణుపూర్, తౌబల్ జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో రహదారులను దిగ్బంధించి రాకపోకలకు అంతరాయం 2

## రాజీవ్ గాంధీ జయంతికి ఘన నివాళులు



□నిజామాబాద్‌లో విగ్రహానికి పూలమాలలు
□టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నివాళి
□కాంగ్రెస్ నాయకుల పాల్గొనడం
□రాజీవ్ సేవలను స్మరించిన నేతలు 2

## మెడిపల్లిలో కల్తీ మసాలాల గుట్టురట్టు



◆ప్రజారోగ్యంతో చెలగాటమాడిన అక్రమ వ్యాపారం
◆పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో దాడులు
◆రూ.25 లక్షల విలువైన సరుకు స్వాధీనం
◆కల్తీ వ్యాపారులపై కఠిన చర్యల హెచ్చరిక 2

## దక్షిణ మండలి సమావేశానికి భట్టి హాజరు




●మహాబలిపురంలో 31వ సమావేశం నిర్వహణ
●అమిత్ షా అధ్యక్షతన కీలక భేటీ
●దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధిపై చర్చ 2
●సమన్వయ సహకారానికి తెలంగాణ మద్దతు

## సీదిరి అప్పలరాజుకు జగన్ భరోసా



○అక్రమ కేసులతో వేధింపులపై ఆరా
○కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన జగన్
○పార్టీ అండగా ఉంటుందని స్పష్టం 2

## రామకృష్ణాపూర్‌ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతాం




■పల్లె పల్లెలో ప్రజా పాలనకు విశేష స్పందన
■పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా వినతుల స్వీకరణ
■గ్రామాభివృద్ధికి పలు హామీలు

హనుమకొండ, ఆగస్టు 20 (మనప్రజాప్రతినిధి): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో నిర్వహించిన "పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రజల నుంచి వివిధ 3

## ఫీజు బకాయిల విడుదలకు బీజేపీ మహాధర్నా



●విద్యార్థుల సమస్యలపై ఆందోళన
● ప్రభుత్వంపై రాంచందర్‌రావు విమర్శలు
●కరీంనగర్‌లో భారీగా పాల్గొన్న విద్యార్థులు

కరీంనగర్, ఆగస్టు 20 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో "ఫీజు బకాయి బీజేపీ లడాయి" 3

## చీనాబ్ వంతెనపై వందేభారత్ రికార్డు



●ప్రపంచంలోనే ఎత్తైన వంతెనపై కొత్త ఘట్టం
●గంటకు వంద కిలోమీటర్ల వేగంతో పరుగులు
●రైల్వే శాఖ అనుమతితో వేగం పెంపు
●జమ్మూకాశ్మీర్ రైల్వేలో మరో మైలురాయి

జమ్మూ, ఆగస్టు 20 (మనప్రజాప్రతినిధి): ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెనపై వందేభారత్ రైలు గంటకు వంద కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి కొత్త చరిత్ర సృష్టించింది. ఈ అరుదైన ఘట్టం ఇటీవల చోటుచేసుకోగా, చీనాబ్ వంతెనపై ఇంత వేగంతో రైలు నడవడం ఇదే తొలిసారి కావడం విశేషం. 2

# మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన నిరసనలు



మెదటి పేజీ తరువాయి

కలిగించారు. దీంతో సాధారణ ప్రజల జీవనం తీవ్రంగా ప్రభావితమైంది. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఖురాయ్ లామ్‌లాంగ్ ప్రాంతంలో నిరసనకారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఖేమ్‌చంద్ సింగ్, హోం శాఖ మంత్రి గోవిందాస్ కొంతౌజమ్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆందోళనకారులు తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలను కూడా బహిష్కరించాలని ఉద్యమకారులు నిర్ణయించారు. గురువారం నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. దీంతో ప్రభుత్వ యంత్రాంగంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 20 నుంచి 22 వరకు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. అదేవిధంగా తౌబల్ జిల్లాలో నిర్వహించాల్సిన జనగణన శిక్షణా కార్యక్రమాన్ని కూడా రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. నిరసనలు మరింత ఉధృతమయ్యే అవకాశాల నేపథ్యంలో ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అప్రమత్తంగా వ్యవహరిస్తామని అధికారులు పేర్కొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతికి ఘన నివాళులు



నిజామాబాద్, ఆగస్టు 20 (మనప్రజాప్రతినిధి): మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని రాజీవ్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సాంకేతిక రంగం, సమాచార విప్లవానికి పునాదులు వేసిన నాయకుడిగా రాజీవ్ గాంధీని కొనియాడారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశ యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ దూరదృష్టి కలిగిన నాయకుడని అన్నారు. దేశాన్ని ఆధునికీకరణ దిశగా నడిపించిన ఆయన ఆలోచనలు ఇప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కూడా రాజీవ్ గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామ్య బలోపేతం, గ్రామీణాభివృద్ధి, సాంకేతిక పురోగతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు రాజీవ్ గాంధీ జీవిత విశేషాలను ప్రస్తావిస్తూ దేశ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ నివాళి కార్యక్రమం గౌరవప్రద వాతావరణంలో సాగింది. కాంగ్రెస్ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# దక్షిణ మండలి సమావేశానికి భట్టి హాజరు




మెదటి పేజీ తరువాయి

మహాబలిపురం, ఆగస్టు 20 (మనప్రజాప్రతినిధి): తమిళనాడులోని మహాబలిపురంలో నిర్వహించిన 31వ దక్షిణ మండలి సమావేశానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రాంతీయ అభివృద్ధి, రాష్ట్రాల మధ్య సమన్వయం, ఉమ్మడి ప్రయోజనాల అంశాలు ప్రధానంగా సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై చర్చించారు. తెలంగాణ తరఫున సమావేశానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పరిపాలనా సమన్వయం వంటి విషయాలపై దక్షిణాది రాష్ట్రాల మధ్య మరింత సహకారం అవసరమని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, పరస్పర సమన్వయంతో అనేక సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కేంద్రం, రాష్ట్రాల మధ్య సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలనే అంశంపై కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రాల మధ్య అనుభవాల మార్పిడి, ఉత్తమ విధానాల అమలు వంటి అంశాలు కూడా సమావేశంలో ప్రాధాన్యత పొందాయి. దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం, సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి దేశాభివృద్ధికి తోడ్పడాలనే సంకల్పంతో ఈ సమావేశం కొనసాగింది. దక్షిణ మండలి వేదిక రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల సాధనకు కీలకంగా నిలుస్తోందని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

# మెడిపల్లిలో కల్తీ మసాలాల గుట్టురట్టు



మెదటి పేజీ తరువాయి

మల్కాజిగిరి, ఆగస్టు 20 (మనప్రజాప్రతినిధి): ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రంపై మల్కాజిగిరి పోలీసులు మెరుపుదాడులు నిర్వహించి భారీ స్థాయిలో మసాలా పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మెడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న సాయి తిరుమల ఎంటర్‌ప్రైజెస్‌లో అపరిశుభ్ర పరిస్థితుల్లో కల్తీ మసాలా పొడులను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడుల్లో సుమారు రూ. 25 లక్షల విలువైన 10.89 టన్నుల మసాలా పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ మల్కాజిగిరి, ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ బృందాలు తనిఖీలు నిర్వహించగా పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి, గరం మసాలాలను ఆహార భద్రతా ప్రమాణాలు పాటించకుండా తయారు చేస్తున్నట్లు బయటపడింది. ముఖ్యంగా కారం పొడిలో 30 శాతం వరకు రంపపు పొడి కలిపినట్లు గుర్తించడం అధికారులను విస్మయానికి గురిచేసింది. ప్రజలు ఉపయోగించే మసాలా దినుసులనే కల్తీ వ్యాపారానికి వినియోగిస్తున్న తీరును పోలీసులు తీవ్రంగా పరిగణించారు. తనిఖీల్లో అసలు బ్రాండ్లను పోలిన నకిలీ ప్యాకింగ్, లేబుళ్లను ఉపయోగించి వినియోగదారులను మోసం చేస్తున్నట్లు కూడా గుర్తించారు. నాసిరకం ఉత్పత్తులను ఆకర్షణీయమైన ప్యాకెట్లలో నింపి మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో సత్యనారాయణ, రుద్రశేఖర్ అనే ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. దాడిలో 2,300 కిలోల పసుపు పొడి, 3,350 కిలోల కారం పొడి, 5,140 కిలోల ధనియాల పొడి, 100 కిలోల గరం మసాలా స్వాధీనం చేసుకున్నారు. తయారీ, ప్యాకింగ్‌కు ఉపయోగిస్తున్న ముడి పదార్థాలు, యంత్రాలు, ప్యాకింగ్ సామగ్రిని కూడా పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సరుకును మెడిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ బి. సుమతి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై చట్టం ఉక్కుపాదం మోపుతుందని హెచ్చరించారు. వినియోగదారుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని కల్తీ ఆహార పదార్థాలను మార్కెట్‌లోకి పంపడం అత్యంత తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వినియోగదారులు ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తయారీ తేదీ, గడువు, బ్యాచ్ నంబర్, ఆహార భద్రతా గుర్తింపు వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. తమ పరిసరాల్లో కల్తీ ఆహార పదార్థాల తయారీ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రజల అప్రమత్తత కూడా కీలకమని బి. సుమతి పేర్కొన్నారు.


# సీదిరి అప్పలరాజుకు జగన్ భరోసా

మెదటి పేజీ తరువాయి



తాడేపల్లి, ఆగస్టు 20 (మనప్రజాప్రతినిధి): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కుటుంబ సభ్యులతో కలిసి తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పరిణామాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. అక్రమ కేసులో అరెస్టై 23 రోజుల పాటు శ్రీకాకుళం జైలులో ఉన్న డాక్టర్ సీదిరి అప్పలరాజుతో జగన్ ప్రత్యేకంగా మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైలులో ఉన్న సమయంలో ఎదురైన పరిస్థితులు, అనంతర పరిణామాల గురించి ఆరా తీశారు. రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని అప్పలరాజుకు జగన్ సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ప్రజల మధ్య ఉండాలని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అప్పలరాజుకు జగన్ భరోసా ఇచ్చారు. పార్టీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు కుటుంబ సభ్యులతో కూడా జగన్ మాట్లాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. పార్టీ నాయకత్వం తమకు అండగా ఉందన్న నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ అప్పలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# చీనాబ్ వంతెనపై వందేభారత్ రికార్డు



మెదటి పేజీ తరువాయి

భారత రైల్వే మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని చాటిచెప్పే ఈ పరిణామం దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోంది. నార్తర్న్ రైల్వే పరిధిలోని వైష్ణోదేవిబానిహల్ మార్గం సుమారు 111 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంది. ఈ మార్గంలోనే చీనాబ్ వంతెన నిర్మించబడింది. కాశ్మీర్ లోయను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమర్థంగా అనుసంధానించే ఈ రైల్వే మార్గం వ్యూహాత్మకంగానూ, ఆర్థికపరంగానూ అత్యంత కీలకమైనదిగా భావిస్తు న్నారు. రైల్వే శాఖ ఇటీవల ఈ మార్గంలో రైళ్ల వేగ పరిమితిని పెంచేందుకు నిర్ణయం తీసుకుంది. భద్రతా ప్రమాణాలు, సాంకేతిక పరీక్షలు, వంతెన సామర్థ్యంపై సమగ్ర పరిశీలన అనంతరం గంటకు వంద కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపేందుకు అనుమతి మంజూరు చేసింది. దీంతో వందేభారత్ రైలు కొత్త వేగంతో ప్రయాణించి విజయవంతమైన రికార్డును నమోదు చేసింది. ఇప్పటి వరకు చీనాబ్ వంతెనపై గరిష్ఠంగా గంటకు 85 కిలోమీటర్ల వేగంతో మాత్రమే రైళ్లు నడిచేవి. వంతెన నిర్మాణ లక్షణాలు, భద్రతా నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ఆ పరిమితిని అమలు చేశారు. అయితే తాజా పరీక్షల అనంతరం వేగ పరిమితిని మరింత పెంచడం ద్వారా రైల్వే కార్యకలాపాల్లో కొత్త దశ ప్రారంభమైంది. ఈ వేగ పెంపు వల్ల ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. కాశ్మీర్ ప్రాంతానికి రైలు సేవలను వేగవంతం చేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఇది బలాన్ని చేకూర్చనుంది. పర్యాటక రంగం, వాణిజ్య రవాణా, ప్రాంతీయ అభివృద్ధికి కూడా ఈ నిర్ణయం తోడ్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన చీనాబ్ వంతెన ఇప్పటికే భారత ఇంజినీరింగ్ ప్రతిభకు ప్రతీకగా నిలిచింది. ఇప్పుడు ఆ వంతెనపై వందేభారత్ రైలు గంటకు వంద కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లడం మరో చారిత్రక ఘట్టంగా నిలిచింది. భారత రైల్వే ఆధునికీకరణలో ఇది కీలక మైలురాయిగా గుర్తుండిపోనుంది.

మన ప్రజాప్రతినిధి



# రామకృష్ణాపూర్‌ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతాం

తరువాయి భాగం



సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 50 మందికి రూ.14.97 లక్షల పెన్షన్లు అందుతున్నాయని తెలిపారు. మొదటి దశలో రెండు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా వాటి నిర్మాణం పూర్తయిందని, రెండో దశలో మరిన్ని అర్హ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. 52 కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని, 65 కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ అందించినట్లు వివరించారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని మంత్రి వివరించారు. గ్రామంలోని 610 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.55.89 లక్షలు అందించగా, రైతు భీమా కింద ఇద్దరు రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం అందించినట్లు చెప్పారు. రైతు రుణమాఫీ, సన్న వడ్ల బోనస్ వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక ఊరట కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. హనుమాన్ ఆలయం, పోచమ్మ ఆలయం అభివృద్ధి, అంతర్గత సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్, కమ్యూనిటీ హాల్, తిమ్మాపూర్ రహదారి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామ ప్రజలు ఇకపై రేషన్ సరుకుల కోసం ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్టీల్ బ్యాంకుల వినియోగాన్ని విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన స్టీల్ సామగ్రి అందజేస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నామని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం కింద గ్రామంలోని పలువురు లబ్ధిదారులు సోలార్ విద్యుత్ సదుపాయం పొందుతున్నారని మంత్రి పేర్కొన్నారు. భూగర్భ జలాల సంరక్షణ కోసం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్న గ్రామమైన రామకృష్ణాపూర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ఎల్-నినో ప్రభావం ప్రత్యామ్నాయ పంటల సాగుపై కొమురవెల్లి మండల రైతులకు అవగాహన సదస్సు




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.వాతావరణ మార్పులు,ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్‌లో ఏర్పడే నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు,నీటి సంరక్షణపై కొమురవెల్లి రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం కొమురవెల్లి రైతు వేదికలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లో మరియు వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును తగ్గించి,తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్, కందులు,మినుములు ,సజ్జ,రాగి,ఆముదం, పొద్దుతిరుగుడు,వేరుశనగ,మరియు కూరగాయలు వంటి పంటలను నేల స్వభావం,నీటి లభ్యత,మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకొని సాగు చేయాలని రైతులకు సూచించారు.అలాగే వర్షపు నీటిని పొలంలోనే నిల్వ చేసుకునేందుకు ఫామ్ పాండ్‌ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని,ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు వివరించారు.పరిమిత నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలపై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి కె.వెంకట్రావమ్మ మాట్లాడుతూ,ప్రత్యామ్నాయ పంటల సాగు,పంటల వైవిధ్యీకరణ మరియు నీటి పొదుపు పద్ధతులపై రైతులకు వివరించారు.సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు,నీటి సంరక్షణకు అందుబాటులో ఉన్న అవకాశాలను రైతులకు వివరించారు.రైతులు అధికారుల సూచనలను పాటిస్తూ నీటి వనరులను సంరక్షించుకోవడంతో పాటు,స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ వర్మ,ఏవో.వెంకట్రామమ్మ,మండల స్పెషల్ ఆఫీసర్ సయ్యద్ రఫీక్,ఏపీవో.బాలలింగం,ఏఈఓ.రవళి,కొమురవెల్లి గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మాంజనేయులు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య యాదవ్,ఆత్మ కమిటీ డైరెక్టర్ చింతల పరశురాములు,సోషల్ మీడియా చింతల రమేష్,మరియు రైతులు,పాల్గొన్నారు.

# సాంకేతిక రంగంలో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్టు 20:భారతదేశాన్ని సాంకేతిక పరంగా అభివృద్ధి చేయడంలో స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పాత్ర ఎంతగానో ఉందని చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ 82 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధిలో గురుతర బాధ్యత నిర్వహించారన్నారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన, వారి కుటుంబాన్ని ప్రజలు ఎన్నటికీ మర్చిపోరు అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, కుర్మ లక్ష్మి,కాషాబోయిన శ్రీనివాస్,బల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జుకంటి రాజా గౌడ్,చిన్నశివనూర్ ఉపసర్పంచ్ బోలా ప్రశాంత్,,వార్డు సభ్యులు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు,శ్రీను నాయక్,యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, రాజు,కాషాబోయిన మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల విడుదలకు బీజేపీ మహాధర్నా

తరువాయి భాగం



పేరుతో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు పాల్గొని విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. మహాధర్నాలో పాల్గొన్న విద్యార్థులు, యువకులు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఫీజుల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.సభను ఉద్దేశించి మాట్లాడిన ఎన్. రాంచందర్‌రావు గత ప్రభుత్వ కాలం నుంచి వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. ప్రస్తుతం కూడా విద్యార్థులకు సంబంధించిన నిధులు విడుదల కాకపోవడంతో వారి చదువులు, భవిష్యత్తు అనిశ్చితిలో పడుతున్నాయని విమర్శించారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాలేజీలకు నిధులు అందకపోవడంతో అధ్యాపకులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని, కొన్ని విద్యాసంస్థలు ఆర్థిక ఇబ్బందులతో కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ నాయకులు ఆరోపించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని, పెండింగ్ నిధుల విడుదలకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మహాధర్నాలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతికుమార్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా విడుదలయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీజేపీ నాయకులు ప్రకటించారు.

# కమలాయపల్లి పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం, కమలాయపల్లి గ్రామపంచాయతీ సిబ్బందిని వీధుల్లోకి తీసుకోవాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తునికి మహేష్ డిమాండ్,చేశారు. వేధింపులకు గురి చేస్తున్న పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ చేర్యాల మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా తునికి మహేష్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానము వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ సిబ్బందిపై అనేకంగా ఇబ్బందులు వస్తున్నాయని వెంటనే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు కమలాయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శాస్త్రి బాలరాజు గ్రామపంచాయతీ కార్మికులను అకారణంగా ఇబ్బందులకు గురి చేస్తూ విధుల నుంచి తొలగించడం అన్యాయమని అన్నారు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే తొలగించే అధికారం కార్యదర్శి ఎక్కడదని ప్రశ్నించారు కార్యదర్శి ఒంటెద్దు పోకడ పోవడం సరి అయింది కాదన్నారు కార్మికులను ప్రజలను కలుపుతూ పోయే తత్వము ఉండాలన్నారు గతంలో కూడా ఈ కార్యదర్శిపై ఇలాంటి ఆరోపణలు అనేకం ఉన్నాయని అలాంటి కార్యదర్శులు వీధుల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో మండల వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఎంపీడీవో.ఎంపీఓ.చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.కార్యదర్శిని సస్పెండ్ చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని పోరాటంలో కార్మికులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.పంచాయతీ కార్మికుల పోరాటానికి సిఐటియు రైతు సంఘం,కల్లుగీత కార్మిక సంఘం,మత్స్య కార్మిక సంఘ నాయకులు మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్,రైతు సంఘం చేర్యాల పట్టణ కార్యదర్శి తుప్పతి రాజు,మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తేలు ఇస్తారి,గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అమ్ముల బాల నరసయ్య,జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య,మండల గ్రామ పంచాయతీ కార్మికులు మల్లిగారి బాల నరసయ్య,గంగి బాలకృష్ణ,చందు,యాదగిరి,కనకమ్మ,నవీన్, శంకర్,పద్మ,లావణ్య, లచ్చవ్వ,కుమార్,కనకయ్య,సుధా,తదితరులు పాల్గొన్నారు.

# కొండా సుస్మిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కంచ రాములు

## 48 గంటల నిరాహార దీక్ష







మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.పరకాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కొండా సుస్మిత చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ,కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కంచ రాములు నలభై ఎనమిది గంటల నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా కంచ రాములు మాట్లాడుతూ.. బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్న మంత్రి కొండా సురేఖ, గతంలో కొమురవెల్లి దేవస్థానం ఛైర్మన్ పదవిని రెడ్డి సామాజిక వర్గానికి ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించారు.తనపై కేసులు ఉన్నాయనే కారణంతో తనకు పదవి ఇవ్వలేదని చెబుతున్న కొండా సురేఖ,కొండా మురళిపై కేసులు ఉన్నప్పటికీ ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై 'అచ్చ కాంగ్రెస్.. పచ్చ కాంగ్రెస్'అంటూ ఆరోపణలు చేస్తున్న వారు,గతంలో కొండా సురేఖ,కొండా మురళి ఎన్ని పార్టీలు మారారో ఒకసారి గుర్తు చేసుకోవాలని కంచ రాములు అన్నారు.ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని,కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసే వరకు తన నిరసన కొనసాగుతుందని కంచ రాములు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ మరియు మున్సిపల్ ఛైర్మన్ ఎర్రమల్ల సుధాకర్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్,కౌన్సిలర్ పాముకుంట్ల ప్రసాద్ గౌడ్,సీనియర్ నాయకులు చింతకింది మల్లేష్, జాయ మల్లేష్,మేకల సమ్మయ్య,నోముల సోమయ్య,గోరిగే రవి కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ మొగిలి బిక్షపతి,పి ఎస్ ఎస్ డైరెక్టర్ కంచంపల్లి గవ్వల బిక్షపతి,కొలుపుల యాదగిరి,రమేష్,శ్రీనివాస్,కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు

# శక్తి విలీనం వద్దు.. జీవో 97ను రద్దు చేయాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్టు 19 : సాంకేతిక విద్యను 'శక్తి' శాఖలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం చేగుంట పాలిటెక్నిక్ విద్యార్థులు గాంధీ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఐటీఐ, పాలిటెక్నిక్ విభాగాలను విలీనం చేయడం వల్ల సాంకేతిక విద్యకు నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.పాలిటెక్నిక్ అనంతరం బీటెక్‌లో ప్రవేశానికి సీట్ల సంఖ్య పెంచాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని పెంచి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి స్పందించి జీవో నంబర్ 97ను ఉపసంహరించుకుని, సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని విద్యార్థులు కోరారు. సాంకేతిక విద్యను విలీనం చేయడం కంటే ఆధునిక ప్రయోగశాలలు, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ దానిని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్య ఉప కేంద్రానికి పరికరాలు అందజేత



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం,వీరన్నపేట గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్‌కి పరికరాలను ఉపసర్పంచ్ బంగారిగల్ల కిరణ్ గురువారం అందచేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆరోగ్య కేంద్రంలో పల్స్ ఆక్సీమీటర్,గ్లూకోమీటర్,థర్మామీటర్,బీపీ మానిటర్,వంటి అవసరమైన వైద్య పరికరాలు లేవని నా దృష్టికి రాగా,వాటిని సర్పంచ్ శైలజ శివశంకర్,చేతుల మీదుగా అందించడం ఆనందంగా ఉంది అన్నారు..ఇదే కాకుండా గ్రామ ప్రజల ఆరోగ్యం కొరకు మా పాలకవర్గం,మున్ముందు కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు..కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ఆశా వర్కర్ లు,యాదగిరి,వార్డు సభ్యులు,పాల్గొన్నారు.

# జనగామ 20 వ వార్డులో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ పట్టణంలోని ఇరవై వ వార్డులో రేషన్ షాప్ వద్ద నూతనంగా మంజూరైన డిజిటల్ రేషన్ కార్డులను పన్నెండు వందల మంది లబ్ధిదారులకు జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు ఉన్న అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా బియ్యం అందిస్తుందని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరవై వ వార్డు కౌన్సిలర్ దామెర రామ రాజు,మూడవ వార్డు కౌన్సిలర్ బుద్దే జ్యోతి, మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,అధికారులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# 20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయండి
# కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన తోటకూర వజ్రేష్ యాదవ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్ డివిజన్ లో భూగర్భ డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు,మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ బుధవారం కమిషనర్ ను కలిశారు.జవహర్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో దెబ్బతిన్న డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్లను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.20 కోట్లతో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేందుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారు.ప్రతిపాదనలను పరిశీలించి త్వరలో నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామకంఠ పరిధిలో, పాత ఇళ్లకు ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వాలని కూడా వినతిపత్రంలో కోరారు.అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, మాట్లా వినయ్, బొబ్బిలి మంజుల,విజయరాయ్, గజ్వేల్ శంకర్, వెంకటేశ్వర్, సుబ్రహ్మణ్యం,సాయి తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట-మెదక్ మార్గంలో రాకపోకల దారిమళ్లింపు
# డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, ఆగస్టు 20,:మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట గాంధీ చౌక్ నుండి మెదక్ వెళ్లే రహదారిలోని రైల్వే లెవల్ క్రాసింగ్ (రాజ చీశ్.228టి) వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి ప్రారంభం కానున్నందున ఆ మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) అంబదాస్ రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణం పూర్తయ్యే వరకు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు ఎల్సీ గేట్ వద్ద ఉన్న సీసీ రోడ్ నుండి పాత జాతీయ రహదారి (ప్రస్తుత ఆర్‌యూబీ), బస్టాప్ ఎదురుగా గల వెంచర్ మీదుగా వెళ్లాలని పేర్కొన్నారు. కార్లు, బస్సులు, డీసీఎం వంటి వాహనాలు నార్సింగి నుండి మీర్జాపల్లి మీదుగా శంకరంపేట (ఆర్) డబుల్ రోడ్డు ద్వారా ప్రయాణించాలని, భారీ వాహనాలు, లారీలు రామాయంపేట లేదా నర్సాపూర్ మార్గాల ద్వారా వెళ్లాలని స్పష్టం చేశారు. అలాగే మాసాయిపేట నుండి మెదక్ వెళ్లే వాహనాలు ధర్పల్లి మీదుగా శంకరంపేట (ఆర్) రోడ్డు ద్వారా, తూప్రాన్ నుండి మెదక్ వెళ్లే వాహనాలు వెల్దుర్తి – ఉప్పులింగాపూర్ – గవ్వలపల్లి మీదుగా ప్రయాణించవచ్చని తెలిపారు. ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని డీఆర్వో కోరారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ





ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 20 : భారత రత్న స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారుమొదట పట్టణంలోని లికాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఅనంతరం పట్టణంలోని హౌసింగ్ బోర్డు ఎస్పీ కన్వెన్షన్ నందు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ సర్కార్యక్రమం నల్గొండ పార్లమెంట్ ఇంచార్జ్ బల్మూర్ వెంకట్‌పార్లమెంట్ కోఆర్డినేటర్ కస్బ శ్రీనివాస్ రావు డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత హాజరయ్యారు రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక సాంకేతికతతో కూడిన దేశంగా తీర్చిదిద్దడంలో రాజీవ్ గాంధీ కీలకమైన పాత్ర పోషించారన్నారు యువతకు ప్రాధాన్యత, విద్య సాంకేతిక రంగాల అభివృద్ధి కంప్యూటర్ టెలికమ్యూనికేషన్ రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు నేటి ఆధునిక భారతదేశానికి బలమైన పునాదులు వేశాయి అన్నారు దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని నమ్మిన రాజీవ్ గాంధీ గారి ఆలోచనలు నేటి తరానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకం గ్రామీణ స్థాయి నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తపై ఉంది తెలిపారు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకోవడంతో పాటు, లిసమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, యువతకు మెరుగైన భవిష్యత్తు, సాంకేతిక అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు అనంతరం సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం బి ఎల్ ఎ లతో కృతజ్ఞత సభ నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ కార్యక్రమం విజయవంతం కావడంలో నియోజకవర్గంలోని బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో చేసిన కృషి సమన్వయం అంకితభావం అభినందనీయం అని పేర్కొన్నారుపార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి కార్యకర్త ప్రతి బి ఎల్ ఏ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది ప్రజలకు, పార్టీకి మధ్య వారధిగా పనిచేస్తున్న బిఎల్ఎ ల సేవలను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తాం రాబోయే రోజుల్లో కూడా ఇదే ఐక్యత సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేద్దాం అని ఎమ్మెల్యే అన్నారు కార్యక్రమానికి హాజరైన నాయకులు ప్రజాప్రతినిధులు బి ఎల్ ఎ లు పార్టీ కార్యకర్తలు మరియు ఇతరులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు కౌన్సిలర్లు ఇంచార్జులు బి ఎల్ ఎ లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 20:ఆధునిక భారతదేశ సాంకేతిక విప్లవ పితామహుడు, దేశ ప్రగతికి బాటలు వేసిన మహోన్నత నాయకుడు, భారతరత్న, దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి శుభ సందర్భంగా మిర్యాలగూడ పట్టణం ఎస్పీ కన్వెన్షన్ లో నిర్వహించే జయంతి వేడుకలలో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఆడోత్ అశోక్ వారికి శతాధిక వందనాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వార్డు ప్రజలందరికీ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హృదయపూర్వక జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.దేశంలో 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించి, కంప్యూటర్ మరియు టెలికాం విప్లవాన్ని తీసుకువచ్చి యువత భవిష్యత్తును మార్చిన ధీశాలి రాజీవ్ గాంధీ గారని, ఆయన ఆశయ సాధనలో మనమందరం భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి 6వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ 6వార్డ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విద్యార్థులతో ఘనంగా వేడుకలు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 20 :మిర్యాలగూడ పట్టణంలోని శివాని టెక్నో స్కూల్ నందు మాజీ ప్రధానమంత్రి, భారత రత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఆధునిక అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు ముఖ్యంగా విద్యార్థులుయువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దేశంలో కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత కల్పించిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ గారని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో యువత పాత్ర అత్యంత కీలకమని గుర్తించిన రాజీవ్ గాంధీ గారు, యువతకు రాజకీయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించే దిశగా ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించేందుకు కృషి చేశారని తెలిపారు రాజీవ్ గాంధీ గారి ఆలోచనలు, ఆశయాలు నేటి విద్యార్థులు మరియు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అందుకే విద్యార్థులతో కలిసి ఆయన జయంతి వేడుకలను నిర్వహించేందుకు శివాని టెక్నో స్కూల్‌కు విచ్చేశామని ఎమ్మెల్యే తెలిపారుఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తేనెటీగల పెంపకం స్వయం ఉపాధికి మార్గమని కలెక్టర్ ప్రతిమా సింగ్...

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ ప్రతినిధి ఆగస్టు 20/గురువారం హవేలీ ఘన్‌పూర్ బోగడ భూపతిపూర్ గ్రామంలో రైతు జైపాల్ రెడ్డి పొలంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతుల తేనెటీగల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ , పరిశీలించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదిమంది రైతులకు 104 తేనెటీగల పెంపకం బాక్సులు అందజేయడం జరిగిందని 40% సబ్సిడీ, 60 శాతంలబ్ధిదారుల వాటాతో ఈ తేనె తీగల పెంపకం కార్యక్రమాన్నిచేపడుతున్నట్టు తెలిపారు.ఒక బాక్సు తేనె తీగల



పెంపకానికి 6,000 రూపాయలు ఖర్చుకాగ అందులో ఉద్యానవన శాఖ సబ్సిడీ 2,400 ఉంటుందని, లబ్ధిదారిన వాటా 3,600 చెల్లించాల్సి ఉంటుందన్నారు 15 రోజుల వ్యవధిలో ఒక బాక్స్ తేనెటీగల పెంపకం ద్వారా మూడు కిలోల తేనె ఉత్పత్తి కాగా ఒక కేజీకి 600 చొప్పున 1800 రూపాయల నికర ఆదాయం వస్తుందని. 104 బాక్సుల ద్వారా 10 మంది రైతులకు 312 కేజీల తేనె ఉత్పత్తి ద్వారా ఒక నెలకు 1,87,200 ఆదాయంచేకూరుతుందన్నారు జిల్లా ఉద్యానవన శాఖ ప్రోత్సాహకాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు.కొండతెర, కొండిలేని, ఐరోపా, పుట్ట, విసినకర్ర తేనెటీగలు వంటి రకాలు ఆర్థిక ప్రాముఖ్యను అంది స్తాయని స్పష్టం చేశారు. తేనెటీగల పెంపకం నైపుణ్యత గల పరిపూర్ణ అనే వ్యక్తి ద్వారా సంపూర్ణ అవగాహన చేసుకుని పెంపకంలో మేలుకోలు తెలుసుకుని భవిష్యత్తులో ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు. రైతులు వ్యవసాయ సాగు పంట తోపాటు అనుబంధ రంగాల్లో పట్టు సాధించాలన్నారు. వ్యయసాయ అనుబంధ పద్దతుల్లో భాగంగా శాస్త్రీయంగా తేనెటీగల పెంపకంపై జిల్లా ఉద్యానవన శాఖ తీసుకుంటున్న చొరవ ను కొనియాడారు. ఈ పెంపకంలో రైతులు ఉద్యాన పంటలో ఉత్పాదకతను పెంచి ఆదాయంతోపాటు అదనపు ఉపాధిఅందుతుందన్నారు. దేశంలోనే తేనె టీగల ఉప యోగాలు వాటి మనుగడలను ప్రాచీన కాలంలోనే గుర్తించినట్లు తెలిపారు. తేనెటీగల పెంపకం అనేది రైతు లకు పంట అధిక సాగు, రైతులకు ఎంత గానో ఆర్థికంగాలాభంచేకూరుస్తుందన్నారు. రైతులు ఆర్థిక స్వాలంభనకు కృషి చేసి జీవి తంలో స్థిరపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవకుమార్, సంబంధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందేలా ప్రోత్సహించాలి

## ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేస్తున్న రైతును అభినందించిన కలెక్టర్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ ప్రతినిధిఆగస్టు 20//హవేలీ ఘనపూర్ మండలం బొగడ భూపతి పూర్ గ్రామంలో రైతు సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ డ్రాగన్ ఫ్రూట్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.గురువారం హవేలీ ఘనపూర్ మండలం బొగడ భూపతి పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి, రైతు దొమ్మట జైపాల్ రెడ్డి సాగు చేస్తున్న ఒక ఎకరం డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించారు. రైతు ఒక ఎకరం



విస్తీర్ణంలో డ్రాగన్ ఫ్రూట్‌ను సాగు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ తోటలో మొక్కల పెరుగుదల, పూత వచ్చే విధానం, పంట దిగుబడి, సాగు ఖర్చులు, మార్కెట్ ధరలు, తదితర అంశాలపై కలెక్టర్ రైతుతో వివరంగా మాట్లాడారు.పంట సాగుకు ప్రభుత్వం నుంచి అందిన సబ్సిడీ ఎంత, సబ్సిడీ ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను ఏ సైజులో కట్ చేస్తారు, కత్తిరింపు విధానం ద్వారా మొక్కల పెరుగుదలను ఎలా నియంత్రిస్తున్నారు, కలుపు మొక్కలు రాకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు అనే అంశాలపై కూడా ఆరా తీశారు. తోటలో ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ పనితీరును కూడా పరిశీలించి, మొక్కలకు అవసరమైన మేరకు నీటిని అందించే విధానం, నీటి వినియోగ సామర్థ్యం, తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు.అలాగే డ్రాగన్ ఫ్రూట్ మొక్కలకు పూత ఎలా వస్తుంది, పూత వచ్చిన తర్వాత ఎన్ని రోజులకు కాయలు కోతకు వస్తాయి, ప్రస్తుతం పంటకు మార్కెట్‌లో లభిస్తున్న ధర ఎంత అనే విషయాలపై కలెక్టర్ రైతుతో చర్చించారు. ఆర్గానిక్ పద్ధతిలో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తూ, ఆధునిక సాగు విధానాలను అనుసరిస్తున్న రైతు జైపాల్ రెడ్డి లి అనుభవాలను లికలెక్టర్ ఆసక్తిగా తెలుసుకున్నారు.తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల, అధిక విలువకలిగినప్రత్యామ్నాయ పంటలను రైతులు స్వీకరించేలా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలు, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సాగులో డ్రిప్ ఇరిగేషన్, సేంద్రియ పద్ధతులు, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, ఇతర సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక నేరాలపై అవగాహన సదస్సు

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత స్వావలంబన పై స్థానిక ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్లు షేక్ రియాజ్ వై నాగరాజు గార్ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులు బాల్యదశ నుండే ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలని,ఇటీవల కాలంలో ఆన్లైన్లో జరుగుతున్నటువంటి మోసాల గురించి ఆర్థిక నేరాల గురించి వాటి నివారనోపాయాలను బ్యాంకు ఆఫీసర్లు చక్కగా వివరించడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల




ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు అకౌంటు కలిగి ఉండడంయొక్క ఆవశ్యకత మరియు బ్యాంక్ లావాదేవీలపై అవగాహన జాగ్రత్తలతోపాటు ఆర్థికపరమైన స్వయం నియంత్రణ ఆవశ్యకతను వివరించడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం సైదులు వై జానయ్య కొనత వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరకుడ

## నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )నేరేడుచర్ల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.కాంప్లెక్స్ సమావేశాల సందర్భంగా ఉదయం టీ విరామ సమయంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ప్రధాన డిమాండ్లు2వ పి అర్ సి ని వెంటనే అమలు చేయాలి- 6 డి ఎ లు విడుదల చేయాలి సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలి- రిటైర్మెంట్ అయ్యే



వారికి ఇచ్చే బకాయిలను 2000 కోట్ల నుండి 3000 కోట్లకు పెంచాలి.జీవో 40 25 సవరణ- తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి కొత్త ఈ హెచ్ ఎస్ ను సక్రమంగా అమలు చేయాలి.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్తు కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 27 న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసన, సెప్టెంబర్ 10 న ఛలో హైద్రాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. మధు, ఆర్. శ్రీనయ్య, ఎన్. నరసింహారావు, కే. వెంకటేశ్వరావు, ఎన్. వెంకటేశ్వర్లు, సిహెచ్. వెంకటేశ్వరావు, యం. సైదులు, కె. వెంకటరెడ్డి, వై. సత్యనారాయణ రెడ్డి, సిహెచ్. వెంకన్న, బి. అక్కయ్య బాబు తో పాటు నేరేడుచర్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# ఎల్-నినో ప్రభావం తో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్‌లో ఏర్పడే నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు, వాతావరణం మార్పులు,నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు గురువారం దుద్దెడ రైతు వేదికలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి అధ్యక్షత వహించగా, కొండపాక ఏఎంసి చైర్మన్ వీరూపాక శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో మరియు వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఆయిల్‌పామ్, కందులు, మినుములు, సజ్జ, రాగి, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వులు ,మరియు కూరగాయలు వంటి పంటలను నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకొని సాగు చేయాలని రైతులకు సూచించారు.అలాగే వర్షపు నీటిని పొలంలోనే నిల్వ చేసుకునేందుకు ఫామ్ పాండ్‌ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు వివరించారు. పరిమిత నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలపై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల వైవిధ్యీకరణ మరియు నీటి పొదుపు పద్ధతులపై రైతులకు వివరించారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, నీటి సంరక్షణకు అందుబాటులో ఉన్న అవకాశాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు , హెచ్ఓ కౌసల్య విద్యుత్ శాఖ ఏఈ , మిషన్ భగీరథ ఏఈ ,ఏపీఓ , ఏపీఎం ,మండలశీ లోని వివిధ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఏఈవో లు, మండల రైతులు పాల్గొన్నారు.రైతులు అధికారుల సూచనలను పాటిస్తూ నీటి వనరులనుసంరక్షించుకోవడంతో పాటు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# విద్యార్థుల గొంతు నొక్కడం అప్రజాస్వామికం

## SFI సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక పుల్కల్ రిపోర్టర్ ఆగస్టు 20/శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం, నిర్బంధాలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని SFI సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్‌తీవ్రంగా ఖండించారు. భావప్రకటన స్వేచ్ఛ మా ఏడో గ్యారెంటీ అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు అధికారంలోకి వచ్చాక విద్యార్థుల గొంతు నొక్కుతూ ప్రజాస్వామ్య హక్కులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ




రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌లో భాగంగా ఆందోల్ మరియు శివంపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తమ సమస్యలపైశాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోగా, పోలీసులతోఅణచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు.ప్రభుత్వం తక్షణమే జీవో నెంబర్ 97నుఉపసంహరించుకోవాలని, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానం చేసే తప్పుడు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే ఈ విధానాలను వెనక్కి తీసుకునేంతవరకు SFI ఏమాత్రం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే రాబోయే రోజుల్లో మంత్రుల క్యాంప్ ఆఫీసుల ముట్టడితో పాటు 'చలో సెక్రటేరియట్' వంటి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామనిహెచ్చరించారు. ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థినులకు మరియు విద్యార్థులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ.బక్కి వెంకటయ్య



మన ప్రజా ప్రతినిధి అక్బర్ పేట్ భూంపల్లి మండల్.దుబ్బాక నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా.:పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ.బక్కి వెంకటయ్య మాజీ శాసనసభ్యులు, ప్రజా సేవలో విశిష్టమైన పాత్ర పోషించిన స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం ప్రజా జీవితానికి తీరని లోటని అన్నారు. ఆయన ప్రజలతో మమేకమై, వారి సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన మరణంతో కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులు తీవ్ర విషాదంలో మునిగిపోయారని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య తెలిపారు.చైర్మన్ వెంకటయ్య గారితో పాటు కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మధు, దళిత నాయకులు బిట్ల వెంకటేశ్వర్లు, డి బిఎఫ్ శంకర్,తదితరులు ఉన్నారు.

# మురుగు వాసనతో సతమతమవుతున్న సిద్దార్థ కాలనీవాసులు





మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధి దమ్మైగూడ లోని సిద్దార్థ నగర్ కాలనీ కి వెళ్లే ప్రధాన రహదారి సాయి సిద్దార్థ హై స్కూల్ వరకు గత నెలలో డ్రైనేజీ పనులు అంటూ రోడ్డును తవ్వి పైపులు వేశారు కానీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ పైపులను కొన్ని కలిపి,కొన్ని పైప్ లైన్ లు కల్పకపోవడంతో పాత డ్రైనేజ్ లో నుండి మురుగునీరు రోడ్లపై నిలవడంతో దారిలో వెళ్లే ప్రజలకు దురు వాసనతో పాటు రాకపోకల కు రోడ్డు అద్వానంగా తయారయింది అని ఇక్కడి కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారడంతో వాహనదారులు తరచుగా పడిపోతున్నారని.నిత్యం రద్దీగా ఉండే ఈ దారిని సిద్దార్థ హై స్కూల్ యాజమాన్యం కూడా పట్టించుకోవడంలేదని వాళ్ల స్కూల్ బస్సులే రద్దీగా తిరగడుతున్నాయి ఆ బస్సుల వల్లనే డ్రైనేజీ పైపులు పగిలిపోతున్నాయని బస్సులను కూడా రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారని ఇటు తల్లిదండ్రులు అటు కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఎవరికి చెప్తే ఏం లాభం ఇప్పటికీ రెండు నెలలు గడుస్తుంది ఇంకా ఎన్నిరోజులు పడుతుందో తెలియదని ఆందోళన చెందుతున్న కాలనీవాసులు.కావున స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కాలనీవాసులు కోరుతున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మహబూబ్ నగర్ జిల్లా:కోయిలకొండ. కోయిల కొండకు చెందిన ఆంజనేయులు మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలు ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిట్ల శేఖర్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రమ్ తేజ గౌడ్. మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్. జగన్ గౌడ్. గౌస్. ఆనందు. నాగ రాజు .రామస్వామి. పవన్ కుమార్ గౌడ్. మనోజ్ కుమార్. వార్డు మెంబరు వాడేనా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి డి టి ఎఫ్ రాష్ట్ర నాయకుడు బూర సదానందం డిమాండ్




మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఆగష్టు, 20:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, విద్యా రంగం ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బూర సదానందం డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో అసెంబ్లీ ముట్టడికి దిగుతామని ఆయన హెచ్చరించారు.చందుర్తి మండల డీటీఎఫ్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుడిమల్ల సురేష్, మెట్ట మహేష్ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సదానందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన పిఆర్సి అమలు చేయడం, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, ఉపాధ్యాయులకు ఉచిత మెరుగైన వైద్యం కోసం హెల్త్ కార్డులు అందించడం మరియు బదిలీల ప్రక్రియలను వెంటనే వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి మాట్లాడుతూ, మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా సుమారు 100 మందికి పైగా ఉపాధ్యాయుల నుండి డీటీఎఫ్ సభ్యత్వాన్ని సేకరించినట్లు వివరించారు. అలాగే, 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు కూడా పాత పెన్షన్ పథకాన్ని ( ఓ పి ఎస్) వర్తింపజేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సభ్యత్వ నమోదు మరియు నిరసన కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంగళగిరి చక్రపాణి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు గుండబోయిన శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ అంబటి శంకర్, జిల్లా కౌన్సిలర్లు కొమ్ముల జనార్ధన్, ములుకుంట్ల శ్రీనివాస్, గరిపెల్లి వేణుగోపాల్ తదితర ఉపాధ్యాయ నాయకులు మరియు బాధ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జన్మదిన వేడుకలు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మహబూబ్ నగర్ జిల్లా:కోయిల కొండ మండలం లో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆది ఆంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు వై పవన్ కుమార్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రమ్ తేజ గౌడ్ కస్తూర్బా విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిట్ల శేఖర్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విధ్యాసాగర్ గౌడ్. మాజీ అధ్యక్షులు రవి. సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి. సర్పంచులు. పటేల్ గోవర్ధన్ రెడ్డి. సుజాత ఆనంద్. సంధ్యారాణి నరేష్ గౌడ్. రవి యాదవ్. సంపత్ కుమార్. రామకృష్ణ యాదవ్. శ్రీశైలం. బాలరాజ్ గౌడ్. రాజు గౌడ్. తిరుపతి గౌడ్. రవి నాయక్. సురేందర్ రెడ్డి. యాదయ్య. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం డివిజన్ అభివృద్ధికి మరో ముందడుగు రూ.25 కోట్లతో పలు అభివృద్ధి పనులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి ని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు.ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మరియు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారి సమక్షంలో నాగారం డివిజన్ అభివృద్ధి కోసం రూ. 25 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు చర్చించడం జరిగింది.నాగారం డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు మరియు ఇతర అభివృద్ధి పనులను మరింత వేగంగా చేపట్టేందుకు రూ. 25 కోట్ల నిధులు ఎంతో ఉపయోగ పడనున్నాయి.నాగారం డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నిధుల కోసం కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ టీ.వినయ్ కుమార్ రెడ్డి, అలాగే తోటకూర వజ్రేష్ యాదవ్ నాగారం డివిజన్ ప్రజల తరఫున నా హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ అధ్యక్షుడు ఎల్లసాని భూమయ్య యాదవ్, మాజీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వెంకట రెడ్డి, జీవన్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్, మాజీ కౌన్సిలర్ అన్నంరాజు సురేష్, గండి ఓంప్రకాశ్ గౌడ్, దొడ్డి బాలనరసింహ, పంగా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



మన ప్రజా ప్రతినిధి కొండపాక :మండలంలోని మర్పడగ,రాంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీలను కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మర్పడగా గ్రామ అధ్యక్షులుగా మెరుగు రాజు , రాంపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా చిట్యాల స్వామిలను అందరి మద్దతుతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గశీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అందులో భాగంగా గ్రామ కమిటీలో మర్పడగ గ్రామ ఉపాధ్యక్షుడిగా జంగపల్లి సంతోష్ , ప్రధాన కార్యదర్శిగా లలిశెట్టి రాజేశం, కార్యదర్శిగా కుమార్ రెడ్డి సలహాదారుగా లలిశెట్టి నరేష్, రాంపల్లి గ్రామంలో ఉపాధ్యక్షులుగా అత్కూరి పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా కుంభాల గోపాల్, కార్యదర్శిగా కొంతం శ్రీనివాస్, సలహాదారుల నంగి స్వామి లను ఎన్నుకున్నారు. అనంతరం నవభారత నిర్మాత స్వర్గీయ భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల కనక రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, అందరం కలిసి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యుల సహకారం తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తీసుకొస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల వరకు చేరవేస్తూ, గ్రామంలో పార్టీని బలోపేతంగా చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వాసవి లింగారావు , వర్కింగ్ ప్రెసిడెంట్ గజ వెల్లి సుదర్శన్ , వివిధ గ్రామాల సర్పంచులు కొయ్యడ వెంకటేశం , బొమ్మ మల్లయ్య , పావని శశిధర్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీను , కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ వేముల బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సిద్ధులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికార్జున మాదిగ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాకి రాజశేఖర్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్లకొండ రాజు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరు శ్రీనివాస్ , నరసింహులు , సిరసనగండ్ల ఉపసర్పంచ్ కరుణాకర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్లపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా కమ్మరి మౌనిక



మన ప్రజా ప్రతినిధి నర్సాపూర్ 20:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల్ మానేపల్లి గ్రామానికి చెందిన కమ్మరి మౌనిక ను మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాళిదాసు మల్లేష్ గౌడ్ తెలపడం జరిగింది ఆయన మాట్లాడుతూ మెదక్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఎన్నుకోవడం జరిగింది అని ఆయన అన్నారు కమ్మరి మౌనిక మాట్లాడుతూ నామీద ఎంతో నమ్మకంతో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా నియమించినందుకు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారికి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు డాక్టర్ పట్లోళ్ల మల్లికా అశోక్ గారికి అందరికీ పేరుపేరునా నా మనసుమాంజలి నేను పార్టీలో జాయిన్ అయిన నుంచి పార్టీ కోసం ఎంతో కష్టపడి ఈరోజు నాకు చాలా గర్వకారణంగా ఉండాలని కాసేపు వారిని పార్టీ నాయకుల్లో గుర్తింపు ఉంటుందని వెల్దుర్తి మండల్ బిజెపి కార్యకర్తలకు నా బిజెపి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక నమస్కారాలని అన్నారు.